క్లుప్తంగా

శ్రమదానం..



శ్రమదానంలో పాల్గొన్న విద్యార్థులు

విజయనగరం ఫూల్‌బాగ్: గురజాడ కళాభారతి ఆడిటోరియం పరిసర ప్రాంతాల్లో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డీవైఎఫ్ఐ) జిల్లా కన్వీనర్ సీహెచ్ హరీష్ ఆధ్వర్యంలో గురువారం శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. లక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. యువత చదువు, ఉపాధితో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. పోటీ పరీక్షలకు నిరంతరం పట్టణ కేంద్రానికి వచ్చి చదువుకునే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని, గురజాడ కళాభారతి ఆడిటోరియం ఆవరణలో ఉన్న సౌకర్యాలు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. డీవైఎఫ్ఐ ప్రతినిధులు సమస్యల్ని అధ్యయనం చేసి వినతిపత్రం ఇవ్వడంతో పాటు స్వచ్ఛందంగా శ్రమదానం చేయడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సోమేష్, తవిటయ్య, శంకర్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో కర్ణాటక సంగీత పోటీలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ డీవీ.శ్రీకాంత్, తదితరులు

విజయనగరం టౌన్: ప్రపంచ వ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా కర్ణాటక సంగీత పోటీలను నాదారాధన – 2024 పేరుతో నిర్వహించనున్నట్లు రోటరీ దశగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ డీవీ శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అకాడమీ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 28, 29 తేదీల్లో పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు. రోటరీ మ్యూజిక్ అకాడమీ డాట్ ఓఆర్‌జీ వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు పొందవచ్చన్నారు. వివరాలకు 94401 14618, 94410 42236 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మండపాక రవి, జి.వినోద్ కుమార్, భోగరాజు సూర్యలక్ష్మి, డాక్టర్ రాధికారాణి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

విజయనగరం ఫోర్ట్: కలెక్టరేట్ సబ్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖ ఈఈ పూడి హరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పావనీనగర్, అరుంధతీనగర్, కాంబోయి వీధి, రెల్లివీధి, గణేష్ కోవెలరోడ్, హోటల్ షాలీమార్ వెనకవీధి, కణపాక, కామాక్షినగర్, ఖాళీఘాట్ కాలనీ, మర్రి చెన్నారెడ్డి కాలనీ, సిక్కుకాలనీ, రామయ్యమ్మ కాలనీ, బీసీ కాలనీ, యాతపేట, జర్నలిస్ట్ కాలనీ, రాజుల కాలనీ, ద్వారపూడి రోడ్, రెవెన్యూ కాలనీ, బ్యాంక్‌కాలనీ, సాయి కీర్తననగర్, కామాక్షినగర్, సాయి లలితానగర్, కేఎల్ పురం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడ పరిధిలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం పలు ప్రాంతాలకు సరఫరా నిలిపివేస్తున్నామని డీఈఈ పూడి హరి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కొండవెలగాడ, చంద్రంపేట, టెక్కలి, తుమ్మలపేట, చిన బూరాడపేట, పెద బూరాడపేట, పారసాం, తాళ్లపూడిపేట, గెద్దపేట గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

డెంకాడ: చింతలవలస ఐదో ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విజయనగరం ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ జి.సురేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల నిర్వహణ కారణంగా చింతలవలస, ఏపీఎస్పీ బెటాలియన్, రఘుమండ, గుండాలపేట, బొడ్డవలస, కృష్ణాపురం, వెలంపేట, గెద్దవానిపాలెం, జొన్నాడ, ఆకులపేట, డి.తాళ్లవలస, దువ్వపేట, సత్యనారాయణపురం, చెల్లూరు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో సరఫరా ఉండదన్నారు.

భోగాపురం: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ లైన్లకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో భోగాపురం, కొల్లుపేట, సిమ్మపేట, చెరువుకొమ్ముగొల్లపేట, కారిగొల్లపేట, సుందరపేట, గొర్లెపేట, సవరవిల్లి, రావాడ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జి సురేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

విజయనగరం టౌన్: తిరుమల తిరుపతి దేవస్థానం ఆవరణలో అమ్మానాన్న స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఎన్‌సీఎస్ అధినేత నారాయణం శ్రీనివాస్ దంపతులు, సంస్థ అధ్యక్షుడు పారుపల్లి మధుసూదన్‌ల చేతుల మీదుగా పంపిణీ ప్రక్రియ సాగింది.

సమాజాభివృద్ధిలో.. ఉపాధ్యాయుల పాత్ర కీలకం

• నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి



నెల్లిమర్ల: ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు



డెంకాడ: లెండి కళాశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి



డెంకాడ: కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, తదితరులు

డెంకాడ: విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించే ఉపాధ్యాయుల పాత్ర సమాజాభివృద్ధిలో కీలకమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. జొన్నాడ వద్ద గల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూన, విద్య నేర్పే గురువుకు సమాజంలో ఉన్నత స్థానం ఉందన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు నిత్యం పరితపించాలన్నారు. మన సమాజం గురువును దైవంగా భావిస్తుందని, ఈ స్థానాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే లోకం నాగమాధవిని కళాశాల యాజమాన్యం సన్మానించింది. అలాగే కళాశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి, ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో చైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ చైర్మన్ పి.శ్రీనివాసరావు, సెక్రెటరీ కె.శివరామకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ టి.హరిబాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎస్పీ బెటాలియన్‌లో..

డెంకాడ: మండలంలోని చింతలవలస ఐదో ఏపీఎస్పీ బెటాలియన్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. బెటాలియన్‌లో ఉన్న వెంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బెటాలియన్ ఇన్‌చార్జ్, అడిషనల్ కమాండెంట్ డీవీ రమణమూర్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారతదేశ రాష్ట్రపతిగా పని చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే డెంకాడ శాఖా గ్రంథాలయంలో టీచర్స్ డే నిర్వహించారు. లైబ్రేరియన్ వై.మహేష్, పాఠకులు డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



విజయనగరం టౌన్: ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు



డెంకాడ: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ అడిషనల్ కమాండెంట్ డీవీ రమణమూర్తి, తదితరులు



డెంకాడ: శాఖాగ్రంథాలయంలో డాక్టర్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ మహేష్, తదితరులు

నెల్లిమర్లలో..

నెల్లిమర్ల: మండల కేంద్రంలోని బైరెడ్డి సూర్యనారాయణ కల్యాణ మండపంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు యూఎస్ఎన్ మూర్తి, ఈపు విజయ్‌కుమార్, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ. సదాశివరావు, ఉపాధ్యక్షుడు డి. ఈశ్వరరావు మాట్లాడుతూ, గురువు విశిష్టతను వివరించారు. అనంతరం జరజాపు పేట ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.సుజాత, గరికిపేట ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ ఎర్రినాయుడును సత్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు అల్లూరి విశ్వనాథరాజు, ఎన్. సోమరాజు, ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యు. శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌పీ పైడిరాజు, పీఆర్‌టీయూ నాయకులు ఎం. సన్యాసిరావు, ఎన్. బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

విజయనగరం టౌన్: దానం చేస్తున్న కొద్దీ పెరిగేది విద్య మాత్రమేనని గాజులరేగ నారాయణ స్కూల్ కరస్పాండెంట్ మొయిద నారాయణరావు అన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంఘ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువత

• ఘనంగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విజయనగరం: జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలువురు జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో హెల్పింగ్ హ్యాండ్స్ హిజ్రాస్ అసోసియేషన్ ప్రతినిధులతో పాటు పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు, జెడ్పీ కార్యాలయం సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేవీ సూర్యనారాయణరాజు, గంట్యాడ జెడ్పీటీసీ సభ్యుడు వర్రి నరసింహమూర్తి, గుర్ల ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కనకల రఘురామ్, ఒమ్మి శ్రీను, జెడ్పీ చైర్మన్ చాంబర్ ఇంజినీరింగ్ కోఆర్డినేటర్ పి.విజయ్‌కుమార్, మన్మథకుమార్, ఎస్. కొండలరావు, సురేష్, జిల్లా పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్న శ్రీను జన్మదిన వేడుకలు

నెల్లిమర్ల: జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నెల్లిమర్ల పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గంటా సతీష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదిత్య పబ్లిక్ స్కూల్‌లో కేక్ కట్ చేశారు. సతీష్, కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జానా ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు చాక్లెట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంటా మధు, సురేష్, పాపారావు, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న అభిమానులు



నెల్లిమర్ల: చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హెచ్‌ఐవీపై అవగాహన తప్పనిసరి

• ఎంపీడీఓ చంద్రకళ

విజయనగరం ఫోర్ట్: హెచ్‌ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీఓ జి. చంద్రకళ అన్నారు. మండలంలోని గుండాలపేట గ్రామంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సందర్శన సభలో ప్రజలకు హెచ్‌ఐవీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సత్ప్రవర్తన కలిగి ఉండడం ద్వారా హెచ్‌ఐవీ బారిన పడకుండా ఉండవచ్చన్నారు. హెచ్‌ఐవీ రోగుల పట్ల వివక్ష తగదని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ మేనేజర్ కె. గౌరి, డాక్టర్ అఖిల, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ సిబ్బంది

వరద బాధితులకు మందులు..

విజయనగరం ఫూల్‌బాగ్: విజయవాడ వరద బాధితుల సహాయార్థం జిల్లా మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు రూ.30 వేల విలువైన మందులు సేకరించి సీపీఎం నాయకులకు గురువారం స్థానిక ఎల్‌బీజీ భవన్‌లో అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శంకరరావు, రమణ, శ్రీనివాసరావు, జగన్ మోహనరావు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



సీపీఎం నాయకులకు మందులు అందజేస్తున్న మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు

• విజయనగరంలో జోరువాన..

విజయనగరం జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. చిరు వ్యాపారులు, వాహన చోదకులకు ఇబ్బందులు తప్పలేదు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం



వర్షపు నీటితో నిండిన రాజీవ్ క్రీడా ప్రాంగణం రోడ్డు







వేడుకగా గురు పూజోత్సవం

విజయనగరం: మండలంలోని కోరుకొండ సైనిక్ స్కూల్‌లో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్, గ్రూప్ కెప్టెన్ ఎస్ఎస్ శాస్త్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏటా ప్రదానం చేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును 2024 సంవత్సరానికి సంబంధించి పాఠశాల లైబ్రేరియన్ డాక్టర్ కె.జయప్రకాష్‌కు అందజేశారు. ఇందులో భాగంగా గ్రంధికామరాజు మెమోరియల్ జ్ఞాపికను పాఠశాల ప్రిన్సిపాల్ శాస్త్రి బహూకరించి అభినందించారు. అనంతరం 11వ తరగతి విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి వైస్ ప్రిన్సిపాల్, లెఫ్టినెంట్ కమాండర్ అభిలాష్ బాలచంద్రన్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాలయాల్లో..

విజయనగరం అర్బన్: జిల్లా కేంద్రంలోని వివిధ విద్యాలయాల్లో ఉపాధ్యాయ దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక జేఎన్‌టీయూ గురజాడ విజయనగరం (జీవీ) యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమాల్లో తొలిత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వీసీ ప్రొఫెసర్ డి.రాజ్యలక్ష్మి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.జయసుమ, కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.రాజేశ్వరరావు, డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్, వివిధ విభాగాల అధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



విజయనగరం: సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు



విజయనగరం అర్బన్: సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యూనివర్సిటీ వీసీ తదితరులు

సత్యా విద్యాసంస్థల్లో..

స్థానిక గాజులరేగ సీతం ఇంజినీరింగ్ కళాశాలలో, తోటపాలెంలోని సత్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు, సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీరామమూర్తి, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ సాయిదేవమణి, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేపట్టండి

• ఏడో డివిజన్ వార్డు ప్రజలు

విజయనగరం: తమ ప్రాంతంలో మురుగు కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నగరంలోని ఏడో డివిజన్‌కు చెందిన ప్రజలు కోరారు. నగరంలోని 7వ డివిజన్ దాసన్నపేట ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం ప్రారంభమైన వార్డు పర్యటనలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా అధికారులు పలు సమస్యలను గుర్తించారు. పశువుల సంచారం ఎక్కువగా ఉండడంతో వ్యర్థాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమయంలో స్థానికులు మాట్లాడుతూ, మురుగు కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే నిరుపయోగంగా పడి ఉన్న సామాజిక మరుగుదొడ్డి వినియోగంలోకి తీసుకురావడంతో పాటు పాడైన రోడ్లను అభివృద్ధి చేయాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెంట్ కమిషనర్ తిరుమలరావు స్పందిస్తూ, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల వద్దకు వెళ్లి నిర్వాహకులతో మాట్లాడారు. నవరాత్రి ఉత్సవాలలో పంపిణీ చేసే ప్రసాదాల వితరణలో తప్పనిసరిగా కాగితం, ఆకులతో తయారుచేసినవే వినియోగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ కప్పులు, కవర్లు వినియోగించవద్దన్నారు. అలాగే ఏడో డివిజన్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పొంతపల్లి మాలతి, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



7వ డివిజన్‌లో పరిధిలో సమస్యలపై ఆరా తీస్తున్న అసిస్టెంట్ కమిషనర్, తదితరులు

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

• మండల ప్రత్యేకాధికారి సుధారాణి



లింగాలవలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి సుధారాణి



డెంకాడ: విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ వాసుదేవరావు, ప్రత్యేకాధికారి జమదగ్ని

భోగాపురం: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మండల ప్రత్యేకాధికారి సుధారాణి మండల స్థాయి అధికారులకు సూచించారు. గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె మండలంలోని లింగావలస గ్రామాన్ని సందర్శించి పంచాయతీలో నెలకొన్న సమస్యలపై మండల స్థాయి అధికారులు, గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన గురుపూజోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అధ్వర్యంలో నిర్వహించిన గర్భిణుల సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొని గర్భిణులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ అప్పలనాయుడు, ఎంఈఓ రమణమూర్తి, సీడీపీఓ ఎస్తేరురాణి, ఈఓపీఆర్‌డీ సురేష్, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పరిశీలన..

డెంకాడ: మండలంలోని అమకాం పంచాయతీలోని అమకాం, చిన అమకాం, బెల్లాం, చిట్టిగుంకలాం, తదితర గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలను ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల ప్రత్యేకాధికారి జమదగ్ని, తదితరులు సందర్శించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యాప్రమాణాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై ఆరా తీశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డీడీ స్వరూపారాణి, సర్పంచ్ బలసా కవిత, రాంపిల్లి మహేశ్వరి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.